
18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 6 డిసెంబర్ 2024
పేజీలు : 11

# గత ప్రభుత్వంలో కలెక్టర్లు కలెక్షన్ కింగులయ్యారు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



6లో

# ప్రతి మహిళ ఒక ఎంటర్ ప్రెన్యూర్‌గా మారాలి

- సిఎం రేవంత్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల భాగంగా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం మహిళా శక్తి కార్యక్రమాలపై సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారు. గ్రామస్థాయిలో స్వయం సహాయ సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి సాధించిన ప్రగతిని ఉద్ఘాటిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరా మహిళా బజార్ ఓపెనింగ్: హైదరాబాద్‌లోని శిల్పారామంలో ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా ఇందిరా మహిళా బజార్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ బజార్‌లో మేడ్చల్ జిల్లాకు చెందిన నాలుగు స్వయం సహాయ సంఘాల మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు స్టాల్స్ ఏర్పాటు చేసి, తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. మిగతా 2లో

# అభివృద్ధిలో తగ్గేదేలే ...

- సొంతూరిపై సీఎం రేవంత్ ఫోకస్..
- మారనున్న కొడంగల్ రూపు రేఖలు
- సీఎం ఆదేశాలతో అభివృద్ధివైపు అడుగులు
- వరంగల్ నియోజకవర్గ అభివృద్ధికి వేలకోట్ల నిధులు మంజూరు
- నేడు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



కొడంగల్‌లో ప్రారంభానికి సిద్ధమైన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్

కొడంగల్, డిసెంబరు 5 (మేజర్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ రూపు రేఖలు మారిపోతున్నాయా..? వివరాలు 3లో




అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు (ఫైల్)

## ప్రభుత్వం దివ్యాంగులను

# అన్ని విధాలా ఆదుకుంటుంది

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05)ః దివ్యాంగులు అందరితో సమానమని వారిని వారిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్‌సి భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని అన్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగైతే మిగిలిన హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. మిగతా 6లో

# సోయిలేని వాళ్ళలా మాట్లాడుతున్నారు

- పీవీఆర్ నీ సంగతి మొత్తం తెలుసు
- నోరు అదుపులో పెట్టుకోవడం మంచిది
- ఎమ్మెల్యే శంకర్‌పై విమర్శంటే ఆకాశంపై దుమ్మెత్తిపోసినట్లే
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 05) : బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోయి తప్పి మాట్లాడుతున్నారని, పీవీఆర్ సంగతి షాద్‌నగర్ ప్రజలకు పూర్తిగా తెలుసని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లగచర్ల ఘటన తర్వాత డీకే అరుణపై కుట్రలు జరుగుతున్నాయని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని వారు ఖండించారు. అదేవిధంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై నోరు పారేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీకే అరుణ హక్కులను కాలరాసే ఉద్దేశ్యం ఎవ్వరికీ ఉండదని, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం స్వార్థంలేకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ముందుకు పోతున్నారని అన్నారు. మిగతా 2లో



# స్వచ్ఛమైన నీటిని తాగి ఆరోగ్యాలను కాపాడుకోవాలి

## –జిల్లా ముఖ్య కార్యాలయం ఇంచార్జీ రెడ్డిశెట్టి శ్రీనివాస్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5)ః స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని తాగి ఆరోగ్యాలను కాపాడుకోవాలని మిషన్ భగీరథ శాఖ జిల్లా ముఖ్య కార్యాలయం ఇంచార్జీ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం చేవెళ్లలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో తాగునీటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మిషన్‌భగీరథ నీటిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మనుషులకు ప్రాణాంతకమైన వ్యాధులను తెచ్చిపెడుతున్న ఓఆర్ ఫిల్టర్ నీటిని ఎట్టి పరిస్థితిలో తాగొద్దని సూచించారు. ప్రభుత్వం ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన, స్వచ్ఛమైన తాగునీరు మాత్రమే తాగాలన్నారు. ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు గీతాస్రవంతి, జహ్నవి, టెక్నిషియన్ హరికృష్ణ, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, నాయకులు సున్నపు వసంతం, పాండురంగారెడ్డి, సమతావెంకట్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, గ్రామస్థులు ఉన్నారు.

# సోయిలేని వాళ్ళలా మాట్లాడుతున్నారు

***మొదటిపేజీ తరువాయి...*** మచ్చలేని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై అవాక్కులు చవాక్కులు మాట్లాడితే పరిస్థితి వేరే విధంగా ఉంటుందని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం ఆకాశం మీద దుమ్మెత్తిపోసినట్లేనని వారన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టులను తెచ్చి అక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల నుండి బలవంతంగా భూములను లాక్కునే అలవాటు కాంగ్రెస్ పార్టీకి ఏనాడు ఉండదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అది అందరి పార్టీ అని, ఏ కొందరికీ పరిమితం కాదనే విషయం పీవీఆర్ గ్రహించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ.733.67 కోట్ల రూపాయలతో షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. బీజేపీ పదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనబెట్టిందని విమర్శించారు. ఏడాదికి దేశవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం బీజేపీ ఉద్యోగాల కల్పనను పూర్తిచేస్తే నేటికి పదేళ్ల కాలంలో 20 కోట్ల మంది యువతకు ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. ఆదానీ, అంబానీలకు కొమ్ము కాస్తున్న బీజేపీ వేల కోట్ల రూపాయలను వారికి మాఫీ చేస్తూ వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తే దిగమింగుకోలేని పరిస్థితిలో బీజేపీ ఉందని అన్నారు. మోదీ కాలాదన్ తెచ్చి జీరో అకౌంట్లలో రూ.15 లక్షలు జమ చేస్తానని చెప్పారని, ఇప్పటికీ ప్రజలు ఆయన మాటలు నమ్మి జీరో అకౌంట్లను తెరిస్తే ఇప్పటికీ ఆ ఖాతాలు జీరోగానే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఇక పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికలకు ముందుకు అంబలి కేంద్రాలు, ఉద్యోగాల కల్పన, హెల్మెట్ల పంపిణీ, విష్ణు అన్న రాఖీ కానుక, పట్ట గొలుసుల పంపిణీ అంటూ ఆర్భాటాలు చేసి ఓడిన తర్వాత అన్ని మర్చిపోయాడని అన్నారు. ఎమ్మెల్యేపై పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి చేసిన విమర్శలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని స్థానిక ప్రజానీకం ఎమ్మెల్యేను కలిసి మొరపెట్టుకుంటేనే చటాన్‌పల్లి ఆర్‌వోబీ కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఆదివాసీ గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘునాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, చటాన్‌పల్లి కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ తాలుకా చైర్మన్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కేశంపేట మండల కాంగ్రెస్ నాయకుడు లంకాల సురేష్ రెడ్డి, మైనార్టీ నేత ఇబ్రహీం, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, అగ్గనూరు బస్వం, యాదగిరి యాదవ్, గంగనమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఒక ఎంటర్ ప్రెన్యూర్‌గా మారాలి

**మహిళా శక్తి కార్యక్రమంలో ముఖ్య అంశాలు:**
1. ప్రతి మండలానికి ఒక కాంటీన్ ఏర్పాటు. 2. బ్యాక్‌యార్డ్ పోల్ట్రీ: 100 మందికి ఆర్థిక సహాయం. 3. మదర్ యూనిట్లు: 3 యూనిట్లు ఏర్పాటు.
4. ఎంటర్‌ప్రైజెస్: 1250 కొత్త వ్యాపార యూనిట్లు.
5. సభ్యత్వం: 1700 మంది మహిళలను కొత్త స్వయం సహాయ సంఘాలలో చేర్చడం. **పునరావాసం కార్యక్రమాలు:**మూసీ నిర్వాసిత ప్రాంతాల నుంచి ప్రతాప్సింగారం గ్రామపంచాయతీ నందు పునరావాసం కల్పించారు. కొత్త సంఘాలలో చేర్పించి, మహిళా శక్తి పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మరియు బ్యాంకు లింకేజీల ద్వారా వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు. **మహిళా శక్తి ప్రధాన లక్ష్యాలు:**
గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనను పెంచడం. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను వ్యాపార రంగంలోకి తీసుకురావడం. మహిళా శక్తిని సమర్థవంతంగా వినియోగించి సమాజంలో కీలక మార్పులు తీసుకురావడం. ఈ కార్యక్రమాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, గ్రామీణాభివృద్ధి లో మరింత




వేగాన్ని తెచ్చేలా పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో జీహెచ్‌ఐఏఎల్ అవగాహన ఒప్పందం

శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : తెలంగాణ యువతకు ఏవియేషన్ స్కిల్ డెవలప్ మెంట్ ను పెంచేందుకు జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం వివిధ విమానయాన శిక్షణా కార్యక్రమాలు మరియు సర్టిఫికేషన్లను అందిస్తుంది, ఇది శ్రామిక నైపుణ్యాలను బలోపేతం చేయడానికి మరియు విమానయాన పరిశ్రమ యొక్క పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించింది. రాష్ట్రం, దేశంలో నైపుణ్యాలు, ఉపాధి అంతరాలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం వైఐఎస్ యూ. శ్రామిక నైపుణ్యాలను బలోపేతం చేయడం, యువతకు ఉద్యోగ అవకాశాలను సృష్టించడం, ఆర్థిక వృద్ధిని పెంచడం మరియు ఆర్థిక అభివృద్ధిని ఆకర్షించడం కోసం ఈ భవిష్యత్ చొరవ రాష్ట్ర వ్యూహాత్మక దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. ఏవియేషన్ రంగంతో సహా అన్ని రంగాల్లో మారుతున్న డిమాండ్లకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తరగతి గది కోచింగ్ను పరిశ్రమ ఆధారిత శిక్షణతో మిళితం చేయనుంది వైఐఎస్యూ. విశ్వవిద్యాలయం యొక్క ముఖ్య లక్షణాలలో బలమైన పరిశ్రమ భాగస్వామ్యాలు మరియు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ ధోరణులను ప్రతిబింబించే రెగ్యులర్ కరిక్యులమ్ నవీకరణలతో కొనసాగుతున్న సృజనాత్మకతకు నిబద్ధత ఉన్నాయి.

ఈ భాగస్వామ్యంపై జిహెచ్ ఐఎఎల్ సిఇఒ శ్రీ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ... "విమానయాన పరిశ్రమకు నైపుణ్యం కలిగిన నిపుణుల యొక్క భారీ టాలెంట్ పూల్ అవసరం ఉంది. ఈ భాగస్వామ్యం మన యువతను పరిశ్రమ డిమాండ్ ను తీర్చడానికి శక్తివంతం చేస్తుంది మరియు విమానయాన రంగానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది. ఈ కార్యక్రమం నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుందని, రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలకు దారితీసే ప్రతిభా అంతరాలను పరిష్కరిస్తుందన్నారు.

ప్రొఫెషనల్ క్యూరేటెడ్ కోర్సుల ద్వారా విమానయాన రంగంలో ఉన్నత శ్రేణి నైపుణ్యాలను అందించేందుకు జీఎంఆర్, వైఐఎస్ యూల సంయుక్త కృషి రాష్ట్ర విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అకడమిక్ క్రెడిట్లతో కూడిన సాంకేతిక నైపుణ్యాలు విద్యార్థులకు నిలువు మార్గాలు కల్పించడంతో పాటు అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగంలో తక్షణ ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తెలంగాణ వైస్ చాన్స్ లర్ శ్రీ విఎల్ విఎస్ ఎస్ సుబ్బారావు అన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రం మరియు దేశం కోసం విమానయాన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి పనిచేయడానికి జిహెచ్‌ఐఎఎల్ యొక్క నిబద్ధతకు నిదర్శనం.

# దారుణంగా మారిన సీఎం, స్పీకర్లు ప్రయాణించే రోడ్డు

## –బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5)ఃరాష్ట్ర ముఖ్యమంత్రి, స్పీకర్ ప్రయాణించే ప్రధాన రహదారి ఇంతా దారుణంగా ఉండడం బాధాకరమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ అన్నారు. గురువారం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య బీఆర్ఎస్ పార్టీలో గెలిచి అధికార పార్టీలోకి ఏం ఆశించి పోయావ్.... ప్రజలకు తెలుపాలని అన్నారు. బీఆర్ఎస్‌లో రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ఏనాడు రోడ్డు ప్రస్తావన తీసుకురాలేవన్నారు. గత ఎన్నికల ముందు చెట్లు నరకవద్దని ఎన్‌జీటీ అటాంకం సృష్టిస్తే దాని అదిగమించలేకపోయావని, చెట్లు నాటడానికి ప్రత్యమ్నాయం స్థలం కేటాయించి ఎన్‌జీటీని ఒప్పించాలని సూచించారు. లేనియెడాల ప్రభుత్వంలో తీర్మాణం చేసి స్వచ్ఛందంగా రండి చెట్లు నరుక్కుదామని, మహా అయితే కేసులే అయితాయని, ఓట్లేసిన చేవెళ్ల ప్రజల కోసం కేసులు భరించలేవా.... అని ప్రశ్నించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చినంతా మాత్రన ప్రాణాలు తీరిగి రావాని, మరో ప్రమాదం జరగకముందే రోడ్డు పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు ఆసిఫ్, నరేష్, పృధ్వి, తేజ, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 05): కందుకూరు మండలం నేదునూరు గ్రామం ఇంద్రకంటి రాకేష్ గౌడ్ పదునెట్టాంబడి అయ్యప్ప మహాపడి పూజ వైభంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని నవారు బాల్‌రెడ్డి పంక్షన్ హాల్లో శ్రీశ్రీ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి అమృతహస్తాలతో ముకుంద చారీ గురుస్వామి, రామేశ్వర స్వామి గురుస్వామి ఆధ్వర్యంలో 18 వ మెట్టు పూజలో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలకు పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య భజన కీర్తనలు పాడుతూ ప్రత్యే పడిపూజ చేశారు. పూజలో పీసీసీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేట్ ఎండి అఫ్జల్ బేగ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సరికొండ మల్లేష్, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలనుండి అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గన్నారు.

# రైతు ఋణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : శంషాబాద్ మండల పరిధి మల్కారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో 17 మంది రైతులకు 96 లక్షల రూపాయల చెక్కులను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కారం ప్రాథమిక వ్యవసాయ సంఘం డైరెక్టర్లు హీరేకర్ శివాజీ, పిండి లక్ష్మీ కృష్ణారెడ్డి, మరియు 17 మంది రైతులు బ్యాంక్ సిఓ సురేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సొసైటీ చైర్మన్ సతీష్ మాట్లాడుతూ... రైతులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో రుణాలు చెల్లించి ఇతర రుణాలు పొందవలసిందిగా సూచించారు.

# అభివృద్ధిలో తగ్గేదెలే....

మొదటిపేజీ తరువాయి...

**కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్**

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారా..అభివృద్ధి విషయంలో మాజీ ముఖ్యమంత్రులను రేవంత్‌రెడ్డి ఫాలో అవుతున్నారా.. గతంలో గజ్వేల్‌లో కేసీఆర్ ఫార్ములనే రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో అమలు చేయాలని అనుకుంటున్నారా..ఇంతకీ కొడంగల్ డెవలప్‌మెంట్ కోసం రేవంత్ దగ్గర ఉన్న మాస్టర్ ప్లాన్ ఎంటీ..ఉమ్మడి పాలమూర్ జిల్లాలోని కొడంగల్ నియోజక వర్గంపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ముఖ్యమంత్రి సీటులో కూర్చోగానే కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్లు నిధులు కేటాయిస్తున్నారు. ఇటీవలే నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించారు. అంతేకాదు..ముఖ్యమంత్రి చొరవతో నారాయణపేట, కొడంగల్ రైల్వేలైన్‌కు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొద్ది రోజుల్లోనే కొడంగల్ నియోజకవర్గంలో రైలు కూత వినిపిస్తుందని నియోజకవర్గ ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

**గతంలో సొంత నియోజకవర్గాలపై వైఎస్, కిరణ్ కుమార్‌రెడ్డి, కేసీఆర్ స్పెషల్ ఫోకస్**

గతంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పులివెందులకు ఎక్కువ నిధులు కేటాయించారు. అప్పట్లో ఎక్కువ మొత్తంలో పులివెందులకు నిధులు కేటాయించి అభివృద్ధే తన టార్గెట్ అన్నట్లు వ్యవహరించారు. ఆ తర్వాత రాష్ట్రానికి కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎం అయ్యారు. ఆయన కూడా చిత్తూర్ జిల్లాలోని తన సొంత నియోజకవర్గం పీలేరుకు వేల కోట్లు కేటాయించారు. కేవలం తాగునీటి కోసమే దాదాపు రూ.7వేల కోట్లు కేటాయించారంటే నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతలా పరితపించారో అర్థం చేసుకోవచ్చు. ఆయన తర్వాత ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో అయ్యారు. గజ్వేల్ నుంచి ముఖ్యమంత్రిగా గెలవడమే తరువాయి.. నియోజకవర్గాన్ని అద్దంలా మార్చేశారు. గజ్వేల్‌కు వేల కోట్లు కేటాయించి రూపు రేఖలను మార్చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సొంత నియోజకవర్గం కొడంగల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కొడంగల్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్‌రెడ్డి కొడంగల్ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి అయ్యాయనని చెప్పుకుంటారు. తనకు ముఖ్యమంత్రి పదవిని ఇచ్చిన కొడంగల్‌కు ఎంత చేసినా తక్కువే అంటున్నారు. కొడంగల్ అభివృద్ధి కోసం కడాను ఏర్పాటు చేశారు. గతంలో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు గజ్వేల్ డెవలప్‌మెంట్ ఆథారిటీని (గడా) ఏర్పాటు చేశారు. ఎప్పుడైతే గజ్వేల్‌లో గడా కార్యకలపాలు మొదలయ్యాయో అప్పటి నుంచే గజ్వేల్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గజ్వేల్‌లో ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూట్యూషన్స్, పలు కంపెనీలు వచ్చాయి. అంతేకాదు. ప్రతీ గ్రామానికి రోడ్లు, తాగునీరు లాంటి సదుపాయాలు కల్పించారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధిలో భాగంగా ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

**లగచర్ల భూ సేకరణలో సీఎం రేవంత్ ట్విస్ట్..!**

**ఇండస్ట్రీయల్ పార్కు పేరుతో కొత్త నోటిఫికేషన్**

ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసుండాలంటారు..అదే చేశారు సీఎం రేవంత్. సీఎం సొంత ఇలాఖ కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం లగచర్ల ఘటనను ఢిల్లీ దాకా తీసుకెళ్లి రచ్చరాజకీయం చేసిన కేటీఆర్ సీఎం రేవంత్ వ్యూహంలో చిక్కుకున్నాడు. రేవంత్‌రెడ్డి మెడలు వంచి లగచర్లలో భూ సేకరణను విరమించుకునేలా చేశామని బీఆర్ఎస్ సంబరాలు చేసుకుంది. కానీ అది పూర్తిగా తెలుసుకోకముందే షరా మాములుగా అత్యుత్సాహపు ప్రకటన, సంబరాలు, విజయోత్సవాలు చేసుకొని బోల్తా కొట్టింది బీఆర్ఎస్, కేటీఆర్. రైతులు అక్కడ ఫార్మా కంపెనీ వద్దంటున్నారని, భూములను ఇవ్వమని అంటున్నారని, అందుకే కలెక్టర్‌ను కూడా చూడకుండా దాడి చేశారంటూ సమర్థిస్తూ వచ్చిన కేటీఆర్ గిరిజనులపై పోలీసులు దాడి చేసి, అరెస్టులు చేశారంటూ ఢిల్లీ వరకు వెళ్లారు. అయితే దీనిపై ప్రభుత్వం ఇటీవలే కీలకమైన ప్రకటన చేసింది. లగచర్ల, హకీంపేట్, పోలెపల్లి గ్రామాల పరిధిలో కంపెనీల ఏర్పాటులో భాగంగా అక్కడ ఫార్మా కంపెనీలు ఉండవు..టెక్స్‌టైల్స్ కంపెనీలే ఉంటాయని చెప్పింది. అంతేకాదు ఇండస్ట్రీయల్ పార్కు పేరుతో కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఫార్మా కాకుండా వేరే కంపెనీలైతే స్వచ్ఛందంగా అక్కడి ప్రజలు భూములు ఇస్తామన్న అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. టెక్ట్‌టైల్స్ కంపెనీలు ఏర్పాటు చేస్తే పొల్యూషన్ ఉండదు. పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలుంటాయని చెప్పుకొచ్చింది. అంటే భూ సేకరణ యథావిధిగా ఉంటుంది. పరిహారం విషయంలో కూడా ఇంకా పెంచినా ఆశ్చర్యం లేదు. జనాల తరపున బీఆర్ఎస్ పార్టీ అక్కడ ఫార్మా కంపెనీలతో ఇబ్బందులున్నాయని, సీఎం అల్లుడి ఫార్మా కంపెనీ కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించిన దరిమిలా.. సర్కార్ నిర్ణయంతో బీఆర్ఎస్‌కు గట్టి షాకే ఇచ్చారు సీఎం రేవంత్. ప్రస్తుతం టెక్స్‌టైల్స్ కంపెనీల ఏర్పాటు ప్రకటనతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

- సొంతూరిపై సీఎం రేవంత్ ఫోకస్..
- మారనున్న కొడంగల్ రూపు రేఖలు
- సీఎం ఆదేశాలతో అభివృద్ధి వైపు అడుగులు
- వరంగల్ నియోజకవర్గ అభివృద్ధికి వేలకోట్ల నిధులు మంజూరు
- నేడు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

**నేడు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

కొడంగల్ ప్రాంత అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే రూ.4,369 కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి పనులకు ఫిబ్రవరి 21న సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. తాజాగా నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో రూ.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల పరిధిలోని 312 పాఠశాలల్లో 27వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు హరే రామ, హరే కృష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటి కిచెన్ ద్వారా అల్పాహారం అందించేందుకు స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో రూ.11 కోట్లతో అల్పాహార కేంద్రం, నూతన మండలాలు కొత్తపల్లి, గుండుమాల్, దుద్యాల మండల కేంద్రాల్లో ఒక్కో ఇంటిగ్రేటేడ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.8కోట్ల 50 లక్షలు, నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అదనపు గదులు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.20 కోట్లు, కొడంగల్, కోస్గి మున్సిపాలిటీల అభివృద్ధికి మరో రూ.15 కోట్లకుపైగా నిధులను ప్రభుత్వం కేటాయించింది. శుక్రవారం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరుల చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## కీసర మండలంలో నూతన కాంగ్రెస్ నాయకుల సన్మాన కార్యక్రమం



కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్, 05):కీసర మండలంలో నూతనంగా ఎన్నికైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ బర్లపాటి అరవింద్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి అఖిలేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము ప్రవీణ్ లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి హనుమంతరెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, బక్కని నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఊడ్చిన చైర్మన్ మర్రి దీపిక నరసింహారెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 5) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని మూడవ వార్డులో గురువారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికనర్సింహా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఉడ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జాకట దేవ, కమిషనర్ బట్టు నాగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, స్థానికులు రాజిరెడ్డి, హనుమప్ప, మైపాల్ రెడ్డి, గిరి, రాజశేఖర్, రామకోటి పాల్గొన్నారు.

## "వరి కొయ్యలు కాల్చకుండా భూమి సారాన్ని పెంచండి"

**: మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత**



కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్, 05): ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా కీసర మరియు యాదగారుపల్లి రైతు వేదికలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారిణి మాధ విలత మాట్లాడుతూ, "వరి కొయ్యలను కాల్చితే భూమికి ముఖ్యమైన నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు కోల్పోతాయి. ఇది వాతావరణానికి మరియు భూమి సారానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది" అని వివరించారు.ఆమె వివరించిందేమంటే, వరి కొయ్యలను కాల్చకుండా భూమిలో కలపడం వల్ల అవి సేంద్రియ పదార్థాలుగా మారి భూమికి మంచి సారం ఇస్తాయి. దీనివల్ల భూమిలో తేమ శాతం పెరగడంతో పాటు వానపా ములు, ఇతర మిత్ర పురుగులకు అనుకూల వాతావరణం కల్పించబడు తుంది.ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి రకాలపై అవగాహన కల్పించి, మట్టి నమూనాలు సేకరించడం, వాటి ఆధారంగా పంటల ఎంపిక ఎలా చేయాలో వివరించారు. పైగా, వరి కొయ్యలను భూమిలో కలిపే విధానం వల్ల భూమి ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వందన, రాజ్‌కుమార్ పాత, మరియు రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులను సేంద్రీయ పద్ధతులపై చైతన్యం కలిగించి, భవిష్యత్తులో ఇంకా మెరుగైన దిగుబడుల కోసం పర్యావరణ హితమైన మార్గాలను పాటించాల్సిన అవసరాన్ని తెలిపారు.

## శ్రీ లక్ష్మీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో

# విఘ్నేశ్వరుని ప్రతిష్ఠ మహోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి**



కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్, 05): నాగారం మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ విఘ్నేశ్వరుడి ప్రతిష్ఠ, అలాగే నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమా లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, బోగారం మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, మరియు వి హెచ్ పి సిటి జనరల్ సెక్రటరీ దాసంజి పాల్గొన్నారు.

**పుర ప్రముఖుల సమక్షంలో వేడుకలు:**

ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు మరియు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవస్థానం అభివృద్ధికి తమ మద్దతు తెలుపుతామని పుర ప్రముఖులు పేర్కొన్నారు.



ఈ మహోత్సవం భక్తుల మధ్య ఆధ్యాత్మిక భావనను పెంచి, సమాజంలో శ్రద్ధా భక్తులకు ముఖ్యమైన వేడుకగా నిలిచింది. శ్రీ లక్ష్మీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని భక్తులు ఆకాంక్షించారు.



# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సికిందర్ రెడ్డి

▶▶ మండల అధ్యక్షుడిగా రావుల రాఘవ కురుమ ▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన సికిందర్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన వెదిరే సికిందర్ రెడ్డి, మండల అధ్యక్షుడిగా రావుల రాఘవ కురుమ ఎన్నికయ్యారు. ఈ మేరకు వారు గురువారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు, నియోజకవర్గంలోని యువకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైనా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డితో పాటు ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి యూత్ కాంగ్రెస్ నాయకుల కృషి మరువలేనిదని వారి సేవలను కొనియాడారు. యువ నాయకులు పార్టీకి అత్యంత కీలకమన్నారు. పార్టీలో యువతకు ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఆయా మండలాల, మున్సిపాలిటీల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, ప్రచారకమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 05): యువతను కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా కృషి చేయాలని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, ప్రచారకమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి అన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనా సౌడపు వెంకటేష్ గౌడ్‌ను అభినందిస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సరికొండ మల్లేష్, మండల కో ఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్,సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సరికొండ జగన్, వరికుప్పల బాబు, అల్లే కుమార్, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, అండెకార్ జగదీష్, టేకుల మహేందర్, సబావత్ గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

★ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డిని గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భగా వెంకటేష్ గౌడ్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, నవీన్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి : శంకర్‌పల్లిలో బైక్ ర్యాలీ



శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షులు రాములు, సీనియర్ నాయకులు వాసుదేవ్‌కన్న, డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న ప్రజలకు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటిలను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి సమక్క, సారలమ్మ మీద ఒట్టు వేశారని, రైతుబంధు జాడలేదని, మహిళలకు రూ. 2500, పింఛన్ రూ. 4వేలు, ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమంది రైతులకు మాత్రమే చేశారని విమర్శించారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ ఇప్పటి వరకు ఊసేలేదన్నారు. ప్రభుత్వం హామీలతో పబ్బాం గడుపుతుందన్నారు.రైతులకు రుణమాఫీ చేస్తే రైతులే సంబరాలు చేసుకోవాలి కానీ రాజకీయ నాయకులు మాత్రమే చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రజాదర్బార్ పేరిట నాలుగు నెలలు, మూసీ ప్రక్షాళన పేరిట కాలం గడిపారని, హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు కిషన్‌నాయక్, బీర్ల నర్సింలు, బాబునాయక్ తదితరులు ఉన్నారు.



# హోంగార్డుల సమస్యలు తీర్చండి

రాష్ట్ర హోంగార్డ్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 05) : దేశవ్యాప్తంగా హోంగార్డుల సంఖ్య ఐదు లక్షలకు పైగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలోనే పదహారు వేల మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నా వారి సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని రాష్ట్ర హోంగార్డ్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాలు చాలా సందర్భాల్లో హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. హోంగార్డుగా పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు, రిటైర్మెంట్ అయిన వారికి 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని, అదేవిధంగా కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుళ్ల మాదిరిగా హోంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డు కల్పించాలని డిమాండ్ చేశారు.

## పేద విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన మెడ్రానిక్ యాజమాన్యం

– పాల్గొని అభినందించిన మాజీ సర్పంచ్ ఆంజనేయులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెడ్రానిక్ కంపెనీ వారు షూస్‌ను పంపిణీ చేయడం అభినందనీయమని హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. మెడ్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు సుమారు 200 మందికి షూస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడ్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయమని వివరించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మెడ్రానిక్ కంపెనీ మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని వివరించారు. ఈ మేరకు కంపెనీ యజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డకు పుస్తె మెట్టెలు సహాయం



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్5) : పెండ్లి చేసి చూడు ఇల్లు కట్టి చూడు అన్నారు పెద్దలు ఆడపిల్లల పెండ్లికి సహాయ సహకారాలు అందించడమే మానవ ధర్మం అని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆడ పిల్లల వివాహానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి మరోసారి తన భ్రాతృత్వాన్ని చాటుకున్నాడు. కేశంపెట్ మండలం లోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన పూజిత వివాహం సంధర్బంగా గ్రామ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి తన తల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా పెళ్ళి కూతురు తల్లి తండ్రులు స్వర్ణలత, నరసింహ లకు పూస్తే మెట్టేలను అందించారు. విష్ణువర్ధన్ రెడ్డి మరియు తల్లి తాండ్ర విజయలక్ష్మి గార్లను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి: యంజాల అర్జున్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ అన్నారు. మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు గురువారం జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన జల్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 250 మంది చదువుకునే విద్యార్థులకు గాను, 177 మంది విద్యార్థులే హాజరు కావడం. హాజరైన విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు,రాళ్లు ఉంటుండడంతో టిఫిన్ బాక్స్ లలో ఇంటి నుంచి భోజనం తెచ్చుకొని తింటున్నామని ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తెలిపారు. బియ్యం సైతం నాణ్యమైనవి పంపించడం లేదని వంట చేస్తున్న మహిళలే నాయకుల దృష్టికి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రతి పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించేలా కృషి చేశారన్నారు. ప్రస్తుతం



ప్రభుత్వ పాఠశాలలే కాకుండా గురుకులాలలో కూడా కలుషిత ఆహారంతో విద్యార్థులు అస్వస్థకు గురవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇద్రిస్, జహంగీర్, సాదిక్, సిద్దు, బి అరవింద్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05)ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలలో ముందుకు పోతుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలవుతున్నాయి. ఈ నాలుగు గ్యారెంటీ లలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధికారంలోకి వచ్చిన ఇరవై నాలుగు గంటల లోనే అమలు చేశారు. ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. మహిళా ప్రయాణికులు పెరగడంతో బస్సులలో రద్దీ పెరిగింది, డిమాండ్ కూడా బాగా ఉన్నది. వికారాబాద్ డిపోకు యాభై నూతన బస్సులు కావాలని కోరితే ఆరు బస్సులు పంపారు. ఆర్థిక పరిస్థితి బాగా లేదని తక్కువ బస్సులు ఇచ్చారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇంత దారుణంగా తయారు కావడానికి గత ప్రభుత్వమే కారణం. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలో పడేశారు. జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉండేదిప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిస్థితులను సరిచేయడానికి కష్టపడుతున్నారు. ఏడాది పూర్తయ్యాక ఆర్థిక పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతున్నాయి. భగవంతుని ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఈ ఏడాది నుండి మిగిలిన హామీలను



కూడా అమలు చేస్తారు. వికారాబాద్ నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో గత పదేళ్ళలో రోడ్లు సరిగ్గా లేక ప్రయాణాలు చేయలేని పరిస్థితి ఉండేది. నవంబర్ 30 నాటికి మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో 114 కోట్ల మంది మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణించారు. 3, 856 కోట్ల రూపాయల చార్జీల డబ్బులు మహిళలకు ఆదా అయ్యాయి. మహా లక్ష్మి పథకం రాకముందు బస్సులలో నలభై శాతం మంది మహిళలు ప్రయాణిస్తే పథకం వచ్చిన తరువాత అరవై శాతం మంది ప్రయాణిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని మూడు బస్ డిపోల ద్వారా ఇప్పటి వరకు రెండు కోట్ల ముప్పై మూడు లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. 85 కోట్ల చార్జీల డబ్బులు మహిళలకు ఆదా అయ్యాయన్నారు. బస్టాండ్ లలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలి. కూర్చోవడానికి బేంచీలు, కుర్చీలు, తాగడానికి మంచినీరు, బాత్రూంల సౌకర్యం, లైట్లు, ఫ్యాన్లు వంటివి మంచిగా ఉండాలి.అదేవిధంగా బస్టాండ్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణానికి అయిన ఖర్చులో భాగంగా 1, 375 కోట్లను ప్రభుత్వం తిరిగి ఆర్టీసీకి చెల్లించిందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్, డిపో మేనేజర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు : కలెక్టరేట్‌లో 2కే రన్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః తెలంగాణ ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆధ్వర్యం లో గురువారం ఉదయం 2కే రన్ నిర్వహించారు. ఈ రన్ కలెక్టరేట్ ఆఫీస్ నుండి ప్రారంభమై, మెయిన్ గేట్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గోపాల్ రావు,జిల్లా ఎస్సీ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. సమిష్టి కృషితో ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ రన్ యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంచడమే కాకుండా, ప్రజలలో క్రీడా స్ఫూర్తి పెంచడానికి ఓ ప్రేరణగా నిలిచిందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గోపాల్ రావు పేర్కొన్నారు.

# ప్రజా పాలన... ప్రగతి బాటన

- ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు
- గ్రామాల అభివృద్ధే లక్ష్యం
- హామీలను దశలవారీగా నెరవేరుస్తాం
- కాంగ్రెస్ తోనే తాండూర్ అభివృద్ధి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- దౌలాపూర్ గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల





యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో 2.75 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కష్టం తెలిసిన వాడిగా తాండూరు నియోజకవర్గంలో యాలాల మండలంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి పేదవారికి అండగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రజల కోసం ఉండే ప్రభుత్వమని,గత ప్రభుత్వంలో ఏ అభివృద్ధి జరగలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ, సన్నవడ్లకు 500, సబ్సిడీలో గ్యాస్ సిలిండర్, ప్రజా పాలన, మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలో యాలాల మండలంలో ప్రజాపాలన విజయోత్సవాల వేడుకల్లో భాగంగా పేర్కంపల్లి,పేర్కంపల్లి తండా, ఎన్కేపల్లి గ్రామాలలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్ల,అగ్గనూర్ గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు, మల్ రెడ్డి పల్లి,జుంటుపల్లి, పగిడిపల్లి,రేండ్లగడ్డ తండాలో రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు దానిలో భాగంగా పలు గ్రామలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి,జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు శ్రీధర్, మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, మాజీ పార్టీ అధ్యక్షులు భీమప్ప,హన్మంత్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరేశం,అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప,జుంటుపల్లి రమేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు విజయ్, అగ్గనూర్ వెంకట్ వివిధ గ్రామాల సర్పంచ్లు అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చిలుముల అజయ్ కుమార్ రెడ్డి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..
- పార్టీ బలోపేతానికి పాటు పడుతా..
- సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో యువతకు సముచిత స్థానం



మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణలో నిర్వహించి న ఎన్నికలలో మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చిలుముల అజయ్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యా రు. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన ఎన్నికల్లో చిలుముల అజయ్ రెడ్డి 1446 ఓట్లతో విజయాన్ని సాధించారు. ఈ సంర్భగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముందుకు సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో యువతకు సముచితంగా అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# రాష్ట్రా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ అమీర్ ఎన్నిక

- హస్తం పేదలకు నేస్తం
- రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ద్యేయంగా పని చేస్తా
- సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా రంజకంగా కాంగ్రెస్ పాలన
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా
- పార్టీ బలోపేతానికి పాటు పడుతా
- కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత



మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 5)ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణలో నిర్వహించిన ఎన్నికలలో రాష్ట్రా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పీర్జాదిగూడ కి చెందిన అబ్దుల్ అమీర్ (అజ్జు బాయ్) ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సి ఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా రంజకంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని పార్టీ బలోపేతానికి పాటుపడుతానని తెలిపారు. హస్తం పేదలకు నేస్తంగా ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్‌కి వెన్ను దన్నుగా యువత నిలబడటమే కాకుండా రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ద్యేయంగా పని చేస్తానని అన్నారు. తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతీ ఒక్కరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# చౌడాపూర్ మండల టి.జి.యు.ఎస్ నూతన సంఘం కమిటీ ఎన్నిక




చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తిమ్య నాయక్ ఆధ్వర్యంలో గురువారం చౌడాపూర్ మండల తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా శశిధర్,కె.రాందాస్, ప్రధాన కార్యదర్శిగా సురేష్, అసోసియేషన్ అధ్యక్షులు వి.గోపాల్, ఉపాద్యక్షులు ఎం.హరిప్రసాద్, కార్యదర్శి కె.సంతోష్, ప్రచార కార్యదర్శి ధారాసింగ్, సాంస్కతిక కార్యదర్శి శివరాం, సంఘ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిమ్య నాయక్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 15వ తేదీన జరుపుకునే సంత్ సేవాలాల్ జయంతి రోజును రాష్ట్ర ప్రభుత్వం కూడా జాతీయ సెలవు దినంగా ప్రకటించలని రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో కలెక్టర్లు కలెక్షన్ కింగులయ్యారు

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 05) : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కలెక్టర్లు కలెక్షన్ కింగులుగా మారారని, గతంలో తాను ఎన్నోసార్లు చెప్పానని, ఇప్పుడూ అదేమాటకు కట్టుబడి ఉన్నానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం నియోజకవర్గంలో పనిచేస్తున్న వీఆర్ఏలు తమ డిమాండ్లను పరిష్కరించాలని అసెంబ్లీలో తమ సమస్యలను లేవనెత్తాలని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో అహర్నిషలు సేవలందిస్తూ వచ్చిన వీఆర్ఏల జీవితాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుకుందని అన్నారు. పనిచేసే చిన్న ఉద్యోగులను టార్గెట్‌గా చేసి అక్రమాలకు పాల్పడే వారికి బీఆర్ఎస్ పార్టీ పెద్దలు అండగా నిలిచారని విమర్శించారు. ధరణి పోర్టల్‌ను తెచ్చి కలెక్టర్‌లను మధ్యవర్తులుగా పెట్టి బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను దోచుకుందని మండిపడ్డారు. గతంలో తాను కలెక్టర్లు చేస్తున్న అవినీతిపై ప్రకటనలు ఇస్తే అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కలెక్టర్‌లు అందరు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారన్నారు. తాను చెప్పినట్లుగా బీఆర్ఎస్ హయాంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అమోయ్ కుమార్ అక్రమాలు ఒక్కోటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. వీఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి వారికి న్యాయం జరిగే విధంగా చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని మెప్మాలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్‌లు ఎమ్మెల్యేను కలిసి తమ జీతాలను పెంచాలని వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలోని నందిగామ మండలానికి చెందిన కారోబార్లు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, అదేవిధంగా తమ వేతనాలను 18 నుండి 25 వేల వరకు పెంచాలని, సర్వీస్ కాలంలో ప్రమాద బీమా కల్పించాలని కోరారు.

# ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటుంది



**మొదటిపేజీ తరువాయి...** అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. దివ్యాంగుల పట్ల మానవత్వం ఉండాలి, వారిని మనతో సమానంగా చూడాలి, అంతేకానీ చిన్న చూపు ఉండకూడదని, ఏ సమస్యల నైనా విస్మరించవచ్చు కాని దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని వారే నిజమైన అంగవైకల్యం ఉన్నవారు. దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా స్వంతంగా బతకడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వంతంగా వ్యాపారాలు చేసుకుని స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో బతకాలన్నారు. అంగవైకల్యాన్ని అధిగమించి స్టీఫేన్ హాకింగ్ ప్రపంచ ప్రసిద్ధ భౌగోళిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారన్నారు. ప్రభుత్వ పరంగా మీకు సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ,మా గ్యాక్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్ లు, ఇతర పరికరాలు కావలసిన వారికి చేయూత అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం దివ్యాంగుల కు హక్కులను కలిపించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల ఆత్మ స్థైర్యం తో ముందుకు వెళ్ళాలని, ప్రభుత్వం అన్ని విదాలుగా కృషి చేస్తుందని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల క్రీడలలో గెలుపొందిన విజేతలకు స్పీకర్ గారితో కలిసి బహుమతులు అందజేశారు. అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్తార్ శంషాద్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దివ్యాంగులు. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన సన్మానం



కేశంపెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 5) : నమ్మిన సిద్ధాంతం కొరకు అనేక ఆటుపోట్లు అవరోధాలను పక్కకు తోసి పట్టిన కాంగ్రెస్ జెండాను వదలకుండా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న నాయకులకు పదవులు వస్తావని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు . కేశంపెట్ చర్ల మైసమ్మ సన్నిధిలో మండల పరిధిలోని కొత్తగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మాన కార్యక్రమం వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకున్న యువ నాయకులు అధ్యక్షులు అనుమగళ రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచిన ప్రతి హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తామని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనల మేరకు క్రమశిక్షణగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం,యువజన అధ్యక్షులు రమేష్,ఉప అధ్యక్షులు రాఘవేందర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, అమీర్, శ్రీనాథ్, శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, పర్వతాలు, గిరి,భాస్కర్ ,రాజేందర్ రెడ్డి, రాములు,గోపాల్,సురేష్ రెడ్డి,నగేష్, హరీశ్వర్ రెడ్డి,రాజేష్, సచిన్, భీమయ్య,నవీన్ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఏబీవీపీ భాగ్యనగర మహాసభను విజయవంతం చేయాలి



మహేశ్వరం,మేజర్ న్యూస్(డిజెంబరు 5) : ఏబీవీపీ భాగ్య నగర మహాసభలనుఈ నెల 10న ఓయూలో నిర్వహించనున్నట్లు నాయకులు పేర్కొ న్నారు. గురువారం మహేశ్వరం పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగాని శివ కృష్ణ మాట్లాడుతూ... ఓయూలో జరగబోయే భాగ్యనగర మహాసభలను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ సంఘటన కార్యదర్శి పృథ్వీతేజ, ఏబీవీపీ మహేశ్వరం కార్యదర్శి రాజేష్, మహేశ్వరం నగర కమిటీ ప్రణీత్ , సయీద్ , శ్రీకాంత్, రోహిత్, సిద్దు, చరణ్,నిఖిల్, వైష్ణవి, శ్రీజ, కార్యకర్త రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సౌడపు వెంకటేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 05):కందుకూరు మండల యూత్ అధ్యక్షునిగా సౌడపు వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆగస్టు 4 నుండి సెప్టెంబర్ వరకు నిర్వహించిన ఆల్‌లైన్ ఓటింగ్‌లో అత్యధిక ఓట్లు సాధించడంతో యూత్ అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన కందుకూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చే స్తానని పేర్కొన్నారు. నా విజయానికి వెన్నంటి ఉన్న కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞులు.

## కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా

# బి. ప్రశాంత్ గౌడ్ విజయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ ప్రెసిడెంట్‌గా బి. ప్రశాంత్‌గౌడ్ విజయం సాధించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మిత్రు లకు, శ్రేయోభిలాషులకు ఆయన పేరు పేరునా వినమ్రపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజాపాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఎల్లవేళలా సేవ కులుగా పని చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా షేక్ జహీరుద్దీన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన షేక్ జహీరుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి

★యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రాజు గొల్లూరి ఎన్నిక



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (డిసెంబరు5): మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని నూతన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన రాజు గోల్లూరి అన్నారు. ఇటీవల అలిండియా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ లైన్ ఎన్నికల్లో 946 ఓట్లమెజార్టీతో గెలుపొందారు. మండలంలోని చిన్న తూప్రా గ్రామానికి చెందిన రాజు గొల్లూరి గెలుపొందారు. ఈ సందర్భగా రాజు మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ , పార్టీ ఎదుగుదలకు ఆహార్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఎంతో నమ్మకంతో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకు ప్రతి నిమిషం అప్రమత్తత అవసరం

● డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

● కళాశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలపై శామీర్ పేట డిఐ గంగాధర్, ఎస్సై హారిక అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న డిఐ గంగాధర్, ఎస్సై హారిక

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): విద్యార్థులు మరియు యువత ప్రతీక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని శామీర్ పేట డిఐ గంగాధర్, ఎస్సై హారిక పేర్కొన్నారు. శామీర్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, జగదిరిగుట్ట (శామీర్ పేట) క్యాంపస్‌లో యాంటీ డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐ గంగాధర్ మాట్లాడుతూ, సాంకేతికత పెరుగుతున్న క్రమంలో యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆశలకు మోసపోయి యువత తమ డబ్బు, సమయం, మరియు విలువైన సమాచారాన్ని కోల్పోతున్నారు. చెడు సావాసాలు, అలవాట్ల కారణంగా జీవితాన్ని నాశనం చేసుకోవడంతో పాటు, కొన్నిసార్లు నేరస్థులుగా కూడా మారుతున్నారు. సైబర్ నేరగాళ్ల నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ తన సమాచారం భద్రంగా ఉంచుకోవాలి. ర్యాగింగ్ వంటి ఘటనలు ఎంతగానో హానికరం కాబట్టి వాటిపై నిర్లక్ష్యం చేయకూడదు, అని సూచించారు.

సదస్సులో ఎస్సై హారిక మాట్లాడుతూ.. విద్యార్థులు నేరగాళ్లకు టార్గెట్ కావకుండా అప్రమత్తంగా ఉండాలి. డిజిటల్ లావాదేవీల్లో అధిక జాగ్రత్త అవసరం. ప్రత్యేకించి సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత వివరాలు పంచుకోవడం తప్పుదారి పట్టించవచ్చు. డ్రగ్ సరఫరా గొలుసును కదిలించడంలో యువత ముఖ్యమైన పాత్ర పోషించ కుండా ఉండటానికి ముందుగానే అవగాహన అవసరం, అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. ఇష్రాత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రవంతి, కానిస్టేబుళ్లు సుధ, మాధవి, బొపియా, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు ముఖ్య సూచనలు:**

1. ఆన్‌లైన్ మోసాలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. 2. చెడు సావాసాలు, డ్రగ్స్ వినియోగం జీవితానికి ప్రమాదకరమని గుర్తించాలి. 3. వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలి. 4. ర్యాగింగ్ మరియు సైబర్ నేరాలపై చట్టపరమైన సహాయం తీసుకోవాలి.

సైబర్, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్లు: 1. డ్రగ్స్ సమాచారం కోసం: 18005996969 2. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం: 1930 ఈ కార్యక్రమం విద్యార్థులకు చైతన్యాన్ని పెంచి, భవిష్యత్తులో నేరాల నుంచి దూరంగా ఉండేలా చేయడమే లక్ష్యంగా సాగింది. టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా పోలీసులకు సమాచారాన్ని అందించి, సమాజంలో డ్రగ్స్, సైబర్ నేరాలను నివారించడంలో భాగస్వాములు కావాలని పోలీసులు సూచించారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన విద్యార్థులు

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః


ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు యాలాల్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తాండూరు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగాసీమంతాలు చిన్నారులకు ఏకరూప దుస్తులు ఎమ్మెల్యే అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని, మహిళలు, బాలింతలు, రక్తహీనత ఉన్న వారు వాటిని తీసుకోవాలని పేర్కొన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత,రక్తహీనత నివారించుట గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు చిరుధాన్యాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, యాలాల పిఎసిఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, కర్ణం పురుషోత్తం రావు, బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప, హన్మంత్ ముదిరాజ్, అక్బర్ బాబా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం, అధికారులు సూపర్వైజర్లు మీనాక్షి, రాణి,అంగన్వాడి టీచర్లు గర్భిణీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జక్కా వెంకట్ రెడ్డి (జెవిఆర్) జన్మదిన వేడుకలు

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు


పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నేతలు అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం సాయి సురక్ష వృద్ధ ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్‌లను వృద్దులకు అందించారు ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,కార్పొరేటర్లు మహేష్,మధుసూదన్ రెడ్డి మాధావిరఘుపతి రెడ్డి,కో ఆప్షన్ నదియజావిద్ ఖాన్, బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మహిళ అధ్యక్షరాలు నిర్మల, బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



# సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ ఎన్నికలలో ఓటమి లేని నాయకుడిగా

## నాల్గవ సారి అధ్యక్షుడి బరిలో నిలిచిన బెజ్జంకి హరిప్రసాద్ రావు


నామినేషన్ దాఖలు చేస్తున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు ప్యానల్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 05) : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటమి లేని నాయకుడిగా మూడు పర్యాలు అధ్యక్షుడిగా పనిచేసి నాలుగవ సారి అధ్యక్షుడి బరిలో నిలిచిన కౌన్సిలర్, తాజా మాజీ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు గురువారం తన ప్యానల్ సభ్యులతో కలసి నామినేషన్ దాఖాలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ టౌన్ షిప్‌లో మౌలిక సమస్యల పరిష్కారానికి తను చేసిన సేవలను గుర్తించి గత మూడు పర్యాయాలు అధ్యక్షుడిగా అధరించిన అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాల్గవ సారి అధ్యక్షుడిగా భరిలో నిలుస్తున్నానని, అసోసియేషన్ సభ్యులు మరొక్క సారి అదరించాలని కోరారు. టౌన్ షిప్‌లో ఇప్పటి వరకు అసోసియేషన్ అధ్యక్షుడిగా, స్థానిక కౌన్సిలర్‌గా దాదాపు కోటీకి పైగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. తన ప్యానల్‌లో ఉపాధ్యక్షుడిగా ఎ.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి గా కెఎస్ఆర్ మూర్తి, కోశాధికారిగా ఆర్.రజినీకాంత్, కార్యవర్గం సభ్యులుగా జోగేశ్వర్ రావ్, ప్రతిభ, వెంకట్ రెడ్డి, సరిత, కొండయ్య, ప్రగతి, నక్క శ్రీనివాస్, మంజులను నిలుస్తున్నారని, అసోసియేషన్ సభ్యులు మరొక్క సారి తన ప్యానల్ సభ్యులను అధరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సాయి కుమార్, శృతి భార్గవ చౌదరి, రఫీ, టౌన్ షిప్ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.1200 కోట్లతో ప్రతిపాదనలు

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

కొడంగల్, డిసెంబరు 5 (మేజర్ న్యూస్):

కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.1200 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతి రెడ్డి తెలిపారు. గురువారం కొడంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంత అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జూపల్లి క్రిష్ణారావు తదితరులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. కొడంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో హరే రామ, హరే కృష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 27వేలకు పైగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు నిర్మించిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగా దాదాపు రూ.60 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల అధ్యక్షులు నందారం ప్రశాంత్, నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

శివకుమార్ గుప్త, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఆసిఫ్‌ఖాన్, మల్లికార్జున్, మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ప్రభుత్వ లక్ష్యం

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05)ః మోమిన్ పెట్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33/కెవి విద్యుత్తు ఉపకేంద్రం, అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను సభాపతి ప్రారంభించారు. మోమినిపేట్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 66 లక్షల 73 వేల రూపాయల చెక్కులను అదేవిధంగా 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల 73 వేల చెక్కులను ఆయన అందజేశారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి అంగన్వాడి, పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు సభాపతి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మొరంగపల్లిలో 15వ ఆర్థిక సంఘం, డిఎంఎఫ్టి లు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ( పల్లే దవాఖాన ) భవనాన్ని సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. 266 కోట్ల నిధులతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. కల్కోడ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గృహ ఆవాసాలకు అందించే సోలార్ ప్రాజెక్టుకు మోమిన్ పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింప చేస్తామని అదేవిధంగా రెండు విడతల రైతు భరోసా పై డిసెంబర్ 9న రాష్ట్ర ము ఖ్యమంత్రి ప్రకటించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రక టించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలను చెల్లించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ ,జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సుభాష్ గౌడ్ సురేందర్, మహంత్, స్వామి, విఠల్, జనార్ధన్ రెడ్డి, వేమారెడ్డి, మా నేయ్య యాదయ్, రఘురాం రెడ్డి, ఈ వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, మహేందర్ చారి, చంద్రన్న, విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి తహ సిల్దార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం



చెక్కులను అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ప్రభుత్వంపై ప్రజాగ్రహం తప్పదు

● మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 05) : ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ కార్యక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టుపై ఆయన విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టిందని, పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తుందని అన్నారు. ఇలాంటి ఆధారాలు లేకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్‌రావుపై ఫిర్యాదు చేస్తే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర సాధనలో పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి పథకాలను అమలు చేసి ఓటమెరుగని ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న హరీష్ రావును అరెస్టు చేయడం విడ్డూరమని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వం కాదని, అధికార దాహంతో కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడడం రాజకీయ ధర్మం కాదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

●ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


● నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులుకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యేను, రాష్ట్ర రోడ్డు కార్పోరేషన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపా రు. నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో ఒక్క రైతు కూడా బాధపడకుండా చూడాల్సిన బాధ్యత పాలక వర్గం తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసు కురావాలని తెలిపారు. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలక వర్గం సభ్యుల కు దక్కిందని, బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం సభ్యులు చైర్మెన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మెన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్ లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## అమ్మపల్లి ఆలయ ప్రహరీ నిర్మాణానికి నాంది

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : శంషాబాద్ మండల పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అమ్మపల్లి ఆలయ ప్రహరీ పునః నిర్మాణానికి తమ స్వంత నిధులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మరియు శంషాబాద్ మండలం మాజీ జెడ్పీటీసీ నీరటి తన్విరాజ్ ముదిరాజు శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... గత సంవత్సరం రాజగోపురం నిర్మానం పూర్తి చేయడం జరిగింది ఇప్పుడు కూడా ప్రాకారం పనులు పూర్తి చేస్తామని ఈ పునర్నిర్మాణ కార్యక్రమం మన చేతుల మీద జరగడం తన పూర్వజన్మ సుకృతం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ వైస్ ఎంపీపీ నీల మోహన్ నాయక్, మల్కరం మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి, ఆలయ ఇఓ రామ శర్మ, ఆలయ డైరెక్టర్లు కృష్ణ ముదిరాజ్, సందనవెల్లి శ్రీనివాస్ , గుండాల లావణ్య విశ్వనాథం, ఏ మహేష్ కుమార్, ఎన్ అశోక్ ముదిరాజ్, ఆర్కిటెక్ భావన రెడ్డి గారు,ఎన్ శేఖర్ ముదిరాజ్, పి కుమార్ గౌడ్,హెచ్ శివాజీ, రవి నాయక్,లింగం భిక్షపతి, నరసింహ, నీళ్ళ శ్రీధర్ గౌడ్,ఎం లింగమయ్య, పి వెంకటయ్య, జి వినోద్ కుమార్, పీ బలవంత్, ఏం మహేష్, ఏం సిద్దు మరియు స్థానిక నాయకులు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## మూడు చింతలపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ర్యాకల శ్రీకాంత్ గౌడ్ ఎన్నిక



సీఎం రేవంత్ రెడ్డితో ర్యాకల శ్రీకాంత్ గౌడ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః మూడు చింత లపల్లి గ్రామానికి చెందిన ర్యాక ల శ్రీకాంత్ గౌడ్ యువజన కాంగ్రెస్ మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. ఇటీవల నిర్వహించిన ఆన్‌లైన్ ఓటింగ్ ఫలితాలు బుధవారం విడుదల కాగా, శ్రీకాంత్ గౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ర్యాకల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, నా గెలుపు కు మద్దతుగా పనిచేసిన కాంగ్రె స్ పార్టీ మండల నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. యువజన కాంగ్రెస్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, యువతకు ప్రాతినిధ్యం వహించడానికి నేను కట్టుబడి ఉంటాను, అని అన్నారు.

**పార్టీ నాయకుల అభినందనలు:** శ్రీకాంత్ గౌడ్ గెలుపుపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు పార్టీకి గ్రామస్థాయిలో మరింత బలాన్ని చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు.

**భవిష్యత్ లక్ష్యాలు:** శ్రీకాంత్ గౌడ్ పలు కొత్త కార్యక్రమాలు చేపట్టి, యువతకు ప్రేరణ కలిగించేలా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఇది యువజన కాంగ్రెస్‌కు ఒక గొప్ప విజయమని పలువురు పేర్కొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05)ః దోమ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ మహేష్ బాబు విద్యాధికారి వెంకట్ ఎంపీఓ సోమలింగం దోమ ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతి ఉపాధ్యాయులు, గోపాల్ సాయి కుమార్,ప్రత్యేక ఉపాధ్యాయులు గోవర్ధన్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ ంగా విద్యార్థులకు ఆట పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు.

## సీఎం కప్ క్రీడల్లో పాల్గొనే యువత

● ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

● తూముకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజేశ్వరరావు, కమిషనర్ వెంకట గోపాల్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః సీఎం కప్ క్రీడల కోసం ఆసక్తి గల యువత www.CMCUP2024.TELANGANA.GOV.IN ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తూముకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డిసెంబర్ 10 నుంచి 12 వరకు హకీంపేట్‌లోని స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణంలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా వంటి క్రీడా పోటీలు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ క్రీడల ద్వారా యువత తమ ప్రతిభను చాటుకోవడానికి మంచి అవకాశం అని ఆయన అన్నారు. సకాలంలో దరఖాస్తులు పూర్తి చేసి, క్రీడల్లో పాల్గొనాలని యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, తాసిల్దార్ యాదగిరి రెడ్డి, ఎంఈఓ వసంతకుమారి, ఎస్సై దశరథ్, డిఈఈ సునీత, పిఈటి సత్తిరెడ్డి, ఉపాధ్యాయుడు తిరుమలేష్, నాయకుడు భరత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా యువతకు సూచనలు: ఆన్‌లైన్ దరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకొని డిసెంబర్ 10 నుంచి 12 వరకు. స్థానం: హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణం. పోటీలలో పాల్గొనే క్రీడలు: అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా. ఈ కార్యక్రమం క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించి, యువతలో శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తుందని అంచనా..

# చైల్డ్ గైడెన్స్ సెంటర్ సేవలు అభినందనీయం

- భారత మాజీ క్రికేటర్ లక్ష్మీ వెంకటపతి రాజు




మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): అవసరాల కోసం ఎదురుచుస్తున్న శారీరక, మానసిక లోపాలున్న బాల విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్న చైల్డ్ గైడ్ సెంటర్ సేవలు అభినందనీయమని మాజీ క్రికెటర్ లక్ష్మీ వెంకటపతి రాజు ప్రశసించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాది గూడ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గణేష్ నగర్‌లోని చైల్డ్ గైడెన్స్ సెంటర్ (సిజిసి) అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులుగా వికలాంగుల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం వారోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారత మాజీ క్రికెటర్ లక్ష్మీ వెంకటపతి రాజు హాజరై విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిషన్లో ఎగ్జిబిట్స్ చూసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 25 సంవత్సరాలుగా సిజిసి సెంటర్ సుమారుగా 150 మంది విద్యార్థినీ విద్యార్థుకు మెలకువలు నేర్పుతూ విద్యను అందిండం చాల సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి జైని రోజ్ కుమారి, ప్రిన్సిపాల్ డి.రజిని, ఇన్చార్జ్ సిహెచ్ పీ లక్ష్మి విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రవేట్. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఫించన్లపై కేంద్ర బృందం విచారణ

- తాండూరు మండల అంతారం, బెల్కటూర్లో తనిఖీ
- ఎంపీడీఓ కార్యాలయంలో పేరుకుపోయిన ఫించన్లపై ఆరా తీసిన అధికారులు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): కేంద్ర ప్రభుత్వం అసరా ఫించన్లు అర్హులైన వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఎలా అందుతున్నాయని ప్రత్యేక బృందం అధికారులు చారణ చేపట్టారు. గురువారం తాండూరు మండలం అంతారం, బెల్కటూర్ గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి ద్వారా ఫించన్లపై ఆరా తీశారు. ఫించన్లు భర్తలకు వస్తుండగా పలు కారణాల వల్ల భర్తలు చనిపోయిన వారి భార్యలకు ఎంతమందికి ఇప్పటి వరకు ఫించన్లు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయాలలో ఆసరా ఫించన్లకు సంబంధించి రికార్డులు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఇప్పటికే భర్తలు చనిపోయిన భార్యలకు ఎంత మందికి ఫించన్ అందుతుందని అడడగా అంతారంలో నలుగురు చనిపోయారని, భార్యలకు ఫించన్ రావడం లేదు కార్యదర్శి వివరించారు. ఫించన్లు రాని వారిని అధికారులు పిలిపించి వారి ద్వారా వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. అర్హులైన వారికి ఫించన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హులైన వారికి వెంటనే అన్లైన్ చేయించాలని సూచించారు. ఆసరా ఫించన్లపై ఎవ్వరికి ఎలా అందుతున్నాయని నేరుగా అధికారులు వారి ఇంటింటికి వెళ్లారు. బూరం అనంతమ్మ అనే వికలాంగురాలు, కుటుంబ సభ్యులు జీవనోపాధి కోసం వలస వెళ్లారని కారోబార్ రాజు అధికారులకు తెలిపారు. వడ్డె అనంతమ్మ అనే మరో మహిళకు ఫించన్ అందుతుందా లేదా అని వేరుగా అడిగి తెలుసుకున్నారు. ఫించన్లు పక్కదా పడుతున్నాయా లేకా ఎవరైనా అక్రమాలకు పాల్పడుతున్నారా అనే వాటిపై విచారణ చేసినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అక్రమాలు జరగడం లేదని అర్హులైన వారికి సక్రమంగా అందుతున్నాయని.. తెలిపారు. గ్రామస్తులు గత 5ఏండ్ల నుంచి వింతంతువు ఫించన్ కోసం దరఖాస్తు చేసుకున్నా నేటికి రావడం లేదని లబ్దిదారులు అధికారులకు వివరించారు. వారి వివరాలను నమోదు చేసుకున్నారు. అదేవిధంగా సదరం క్యాంపులో వికలాంగత్వం, బుద్ధిమాంద్యం సర్టిఫికెట్లు పొంది దరఖాస్తు చేసుకున్నప్పటికి రెండేళ్లు గడిచిపోయి ఫించనుక్కు దూరమయ్యామని తెలిపారు. బుడిగ జంగం పెంటప్ప బుద్ధిమాంద్యంతో ఏమి తెలియని యువకుడు సదరం సర్టిఫికెట్ పొందగా రెండేళ్లు ఇవ్వడంతో ఫించన్ వచ్చి నిలిచిపోయిందని తండ్రి అంజిలయ్య అధికారులను వేడుకున్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవాల చుట్టు తిరిగినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. 15 రోజుల్లో ఆన్లైన్ నమోదు చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని డీఆర్డీఏ అధికారి నర్సింలు తెలిపారు. మరోవైపు సదరం సర్టిఫికెట్లు పొందిన అర్హులైన లబ్ధిదారులకు నిరంతరం ఫించన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవాలో ఆన్లైన్ సేవలు కొనసాగుతాయని చెప్పారు. గత కొన్ని రోజుల నుంచి ఆన్లైన్ సమస్య వల్ల నిలిచిపోయిందని, ఆ సమస్య పరిష్కారం అయ్యిందని అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరోవైపు బెల్కటూర్లో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఫించన్ల పంపిణీపై అడిగి తెలుసుకున్నారు. కొందరు అర్హులైన లబ్ధిదారులు ఫించన్లు రావడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. ఏండ్ల నుంచి ఫించన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నామని అయినా రావడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. ఫించన్ సమస్యలపై అధికారులు వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం తాండూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఫించన్ల దరఖాస్తులపై ఎంపీడీఓ విశ్వప్రసాద్లో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని. ఎందుకు ఆన్లైన్ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆన్ లైన్ ఓపెన్ చేస్తే వివరాలు నమోదు చేస్తే ఫించన్ రావడానికి అవకాశం ఉందని అన్నారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు పర్చాయని అని లైన్ చేసేందుకు సిద్దంగా ఉన్నామని ఎంపీడీఓ పేర్కొన్నారు. అధికారుల బృందం ఆసరా ఫించన్లపై సమగ్ర వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం ప్రతినిధులు డిపిఎల్వోఓ శ్రీకాంత్ రెడ్డి, ఎం పీడీఓ పూజ, సీనియర్ అధికారి జ్యోష్ణ, కమలాకర్, డీఆర్డీఏ కార్యాలయ అధికారి నర్సింలు, బూసయ్య తదితరులు ఉన్నారు.



ఫించన్ పై విచారిస్తున్న డీఆర్డీఏ అధికారి నర్సింలు

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 5): కంది పంటకు పురుగుల మందు పిచికారి చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి విద్యుత్ షాక్ కు గురై మరణించిన సంఘటన చేన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బార్లపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి(58) నర్సింలు (45) రామస్వామి( 50) అదే గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి రైతు పొలంలో క్రిమిసంహారక ముందు పిచికారి చేయడానికి వెళ్ళగా ప్రమాదం జరిగినట్లు తెలిపారు. పనుల నిమిత్తం వెళ్ళిన రామకృష్ణారెడ్డి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మరణించగా నర్సింలు రామస్వామిలకు గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం వికారాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రామకృష్ణారెడ్డి కుమారుడు బుచ్చిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు తెలిపారు.

# ద్వీచక్రవాహన దొంగ అరెస్ట్



మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనికీల్లో భాగంగా గురువారం ఉదయం వాహన తనిఖీలో ఓ వ్యక్తి బుల్లెట్ బండిపై అనుమానాస్పదంగా కనిపించడంతో వ్యక్తిని పోలీసులు బుల్లెట్ బండి డ్యాక్యుమెంట్స్ అడగగా ఆవ్యక్తి పొంతన లేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చిన మేడిపల్లి పోలీస్‌లు స్టేషనకు తీసుకువచ్చి విచారించగా అతని పేరు బండారి లతీఫ్ (19) డైలీలేబర్ నాగార్జున సాగర్ నివాసి, ఆవ్యకి బుల్లెట్ బండిని మేడిపల్లిలో దొంగతనం చేశానని, దీంతో పాటుగా 9 పల్సర్ బండ్లను కూడా దొంగతనం చేశానని నేరం ఒప్పుకున్నాడు. అతడినుండి 4 ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకొని అతన్ని రిమాండ్‌కు తరలిస్తునట్లు మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

## మర్యాదపూర్వకంగా పార్టీ పెద్దలను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీర వినోద్



తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కలిసిన చీర వినోద్.

కీసర,మేజర్‌న్యూస్:కీసర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన చీర వినోద్ కురుమ పార్టీ నేతలందరికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈమేరకు ఆయన బుధవారం మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు. తాను పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని హామిఇచ్చారు. తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైయేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి చీర వినోద్ కృతజ్ఞాతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ సినియర్ నాయకులు జనగాం మహేంద్రభూపతిలతో పాటు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బర్లపాటి అరవింద్ ఎన్నిక



కీసర,మేజర్‌న్యూస్: మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బర్లపాటి అరవింద్ (చంటి) నియమితులైన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశగా జిల్లా, మండలాల వారిగా కమిటీలు వేసిన విషయం తెలిసిందే. చీర్యాల్ గ్రామానికి చె ందిన బర్లపాటి అరవింద్ జిల్లా యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడిగా బరిలో ఉండగా ఓపెన్ క్యాటగిరిలో ప్రధాన కార్యదర్శిగా భాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూవజన కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శిగా ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్‌పార్టీకి యూవ నాయకులకు, మద్దతు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నేతలకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. మేడ్చల్ నియోజకవర్గం అధ్యక్షులు తోటకూర రహుల్ యాదవ్, జిల్లా అధ్యక్షులు బోమ్మక్ అజయ్, రాష్ట్ర యూవజన అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.

# తాండూరు మండలంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ

- జిల్లాలోనే ముందు వరుసలో తాండూరు మండలం
- వెల్లడించిన ఎంపీడీఓ విశ్వప్రసాద్



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇంటిం టి, కుల, ఆర్థిక సమగ్ర సర్వే డేటా ఎంట్రీ తాండూరు మండలంలో పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీఓ విశ్వప్రసాద్ తెలిపారు. తాండూరు మండలంలోని 33 గ్రామపంచాయతీ లలో 15600 కుటుంబాలకు సంబంధించి వివరాలు సేకరించగా అందులో డోర్ లాక్ ఉన్న ఇండ్లు 400లకు ఉన్నాయని తెలిపారు. మిగతా 15251 కుటుంబాల కు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ చేయడం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు రాత్రింబవుళ్లు తేడా లేకుండా కష్టపడి డేటా ఎంట్రీ పూర్తి చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలోనే తాండూరు మండలం డేటా ఎంట్రీలో ముందు వరుసలో నిలిచిందని వెల్లడించారు. దీంతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పెద్దేముల్ మండలంలో వెనుకబడిన డేటా ఎంట్రీని తాండూరు మండలంలో ఎంపీడీఓకు ఎంట్రీ చేసే బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు గురువారం 13 కంప్యూటర్ల ద్వారా తమ కార్యాలయంలో సిబ్బందిని నియమించి డేటా ఎంట్రీ చేయిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. డేటా ఎంట్రీకి సహకరిస్తున్న అధికారుల బృందం ఎంపీడీఓ కృతజ్ఞతలు తెలిపారు.

# 4వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు: డీఎస్పీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజు కూడా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కన్వీనర్ గొట్టే సురేష్ మాట్లాడుతూ, 18 నవంబర్ 2024న కలెక్టర్ గారికి అందజేసిన వినతిపత్రంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, అర్హులైన పేదలకు భూమి, ఉపాధి, అన్ని వసతులతో కూడిన ఇల్లు వంటి 5 ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం లేదు. ఈ డిమాండ్లు సామాన్య ప్రజల హక్కులను కాపాడేందుకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ ల ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు కీలకంగా ఉంటాయి, అని పేర్కొన్నారు. ప్రధాన డిమాండ్లు: 1. ఉచిత విద్య అందరికీ. 2. ఉచిత వైద్యం. 3. అర్హులైన పేదలకు భూమి. 4. నిరుపేదలకు అన్ని వసతులతో కూడిన ఇల్లు. 5. అన్ని అర్హులకు ఉపాధి అవకాశాలు. గొట్టే సురేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో డీఎస్పీ ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతుంది, అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు శివ కుమార్, కంటోన్మెంట్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గుండేటి నర్సింగ్ రావు (చిట్టి), కూకట్పల్లి మండల కన్వీనర్ పరశురామ్, శ్రీధర్, సీహెచ్ మల్లేష్, శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

**ఆశా వర్కర్స్ యూనియన్ సంఘీభావం:**

ఈ నిరాహార దీక్షలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ తమ సంఘీభావాన్ని తెలియజేశారు. డీఎస్పీ పార్టీ డిమాండ్లు పేద ప్రజల హక్కులకు సంబంధించినవి. అందుకే మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం, అని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ, సామాన్య ప్రజల సంక్షేమానికి డీఎస్పీ పాటుపడుతున్నట్లు స్పష్టమవుతోంది. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.

# తాండూరులో పెద్ద ఎత్తున కొనసాగిన ర్యాలీ

● బీజేపీ ఆధ్వర్యంలో నిరసనగా పురవీధుల్లో ర్యాలీ



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): తాండూరు పట్టణంలో గురువారం నాడు హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ సాగింది. బంగ్లా దేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ ర్యాలీని చేపట్టారు. హిందు ధర్మ పరిరక్షణ సమితి తాండూరు శాఖ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ పెద్ద ఎత్తున సాగింది. పట్టణంలోని ప్రధాన విధులగుండా బైకుల పై పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఇందిరా చౌక్,మార్వాడీ బజార్,గాంధీ చౌక్,గంజ్,తదితర ప్రాంతాల నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీ కార్యక్రమం బీజేపీ రాష్ట్ర నేత రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేల



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): దోమ ప్రాథమిక పాఠశాలలో స్వయ పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ మహేష్ బాబు విద్యాధికారి వెంకట్ ఎంపీఓ సోమలింగం దోమ ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతి ఉపాధ్యాయులు గోపాల్, సాయికు మార్ ప్రత్యేక ఉపాధ్యాయులు గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగం గా డిఇఓగా రేహాన్ విద్యాధికారిగా జోహ, ప్రధానోపాధ్యాయులు గా పవిత్ర విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బహుమ తులు అందజేశారు.

# రైతులకు మట్టి పరీక్షపై అవగాహన

● అవగాహన కల్పించిన ఏఓ జ్యోతి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ జ్యోతి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): ప్రతి ఒక్క రైతు మట్టిని పరీక్షించి దానికి తగిన పద్ధతిలో సంరక్షించాలని వికారాబాద్ ఏఓ జ్యోతి పేర్కొన్నారు. గురువారం సిద్దులూర్ గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆమె మాట్లాడుతూ... రైతులు తమ భూమిలో ఉన్న పోషకాల ను తెలుసుకోవాలని సూచించారు. మట్టిని పరీక్షించి దానికి తగ్గట్టు పంటలను వేయాలని పేర్కొన్నారు. అధిక రసాయన ఎరువులు వాడటం వలన నేల జీవరాశులు నష్టపోతాయని తెలిపారు. అందుకు గాను రసాయన ఎరువులు వాడటం తగ్గిం చాలని సూచించారు. అనంతరం రైతులకు మట్టి పరీక్షపై అవగాహన కల్పించారు.

# సీనియర్ పాత్రికేయుడి కుటుంబానికి తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం



పాత్రికేయుడు వెంకటయ్య కుటుంబానికి
ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 5 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్‌కు చెందిన సీనియర్ పాత్రికేయుడు వెంకటయ్య ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఇటీవలే వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు వెంకటయ్య రెండో కూమార్తె లాస్య వివాహం నిమిత్తం గురువారం తిరుపతిరెడ్డి అందించిన రూ. 2 లక్షల 50వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మండల నాయకులు వెంకటయ్య కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, కిష్టప్ప, హాజీబాబా, నర్సిములుయాదవ్, శ్యామయ్య యాదవ్, మల్లేశ్, బాబు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): దోమ మండల కేంద్రనీకి చెందిన పోలీస్ కృష్ణరెడ్డి,జయమ్మ (ఆర్టీసీ కంట్రోలర్) దంపతుల రెండవ కుమారుడు రాఘవేందర్ రెడ్డి,తేజశ్విని వివాహ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి మల్లేశం,మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,మాజీ సర్పంచ్ కే.రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,మచ్చేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,శశిధర్ రెడ్డి,సంతోష్, మైను,శ్రవణ్ కుమార్ రెడ్డి,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు గ్రామంలో ఘనంగా ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 5) :మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో ప్రతిష్టాపన చేసే విగ్రహాలను గ్రామంలో ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఊరేగించారు. అంతకుముందు వేద బ్రాహ్మణుల చేత ప్రతిష్టాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపును చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద గోపూజ, వేదస్వస్తి, యాగశాల ప్రవేశము, దీక్షాధారణ, అఖండ స్థాపన, పంచగవ్యప్రశన -మార్జన, త్రిశూల పూజ, నీరాజన మంత్ర పుష్పములు, అంకురార్పణ, అగ్నిమథనం-అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, భౌరీపూజ, ద్వాదశరాగాలాపన, జలాధివఆసము, క్షీరాధివాసము, నీరాజన-మంత్రపుష్పములు వంటి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు శేషి కుమార్, మార్కాంటీ కృష్ణ, గోపనబోయిన పరమేష్, నందు, లక్ష్మణ్, గోపాల్ యాదవ్, తపాలా శేఖర్, పోతర్ల మహేష్, కిరణ్, తుపాకుల సాయి, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి ధన్యవాదాలు

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): దోమ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు నిగా మరోసారి అవకాశం ఇచ్చిన పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దోమ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆన్లైన్ ఓటింగ్లో ఓటింగ్ వేసి గెలిపించి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘట్‌కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొక్క సంజీవరెడ్డి విజయం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 05): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొక్క సంజీవరెడ్డి విజయం సాధించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్త ఎన్నికల్లో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో బొక్కానిగూడ కు చెందిన బొక్క సంజీవరెడ్డి, మరో ఇద్దరు పోటీ చేయగా సంజీవరెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందారు. తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు మంత్రుల చేతుల మీదుగా అల్పాహారం కిచెన్ షెడ్డు ప్రారంభం

బొంరాస్‌పేట్, డిసెంబరు 5 (మేజర్ న్యూస్):

కొడంగల్ నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లోని 27వేలకు పైగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు కొడంగల్‌లో ఏర్పాటు చేసిన హరే రామ, హరే క్రిష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో కిచెన్ షెడ్డును శుక్రవారం మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి క్రిష్ణారావు, దామోదరరాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు కొడంగల్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పూడూరులో కెమికల్ వ్యర్థ జలాలు వదులుతున్న తునవ్ ఫుడ్ పరిశ్రమ

● దుర్వాసనతో భరించాలేని భాదలు పడుతున్న పూడూరు గ్రామస్తులు ● సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ● పత్తా లేని కాలుష్య బోర్డు అధికారులు ● పట్టించుకోని మున్సిపల్ అధికారులు






మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 5) :కాలుష్య నియంత్రణ మండలి కళ్లు మూసుకుంటే రసాయన పరిశ్రమలు నిర్భయంగా కాలుష్య కూట విషాన్ని చిమ్మేస్తున్నాయి.పరిశ్రమలు ఎక్కడో తమ ఉత్పత్తులను ఉత్పత్తి చేసి దర్జాగా తమ దందా చేసుకుంటూ ఉంటున్నాయి. కానీ అవి వదులుతున్న భయంకరమైన రసాయనాలను తునవ్ ఫుడ్ పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో జీవించే అమాయక జనాల ఆరోగ్యాన్ని జబ్బులకు గురిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాలు, జనావాసాల్లో నెలకొల్పేలా అనుమతులు ఇస్తుందెవరో...? ఆయా పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం ప్రమాణాలను పరీక్షించేదెవరో... పట్టించుకునెదెవరో... తెలియక పూడూరు, కిష్టాపుర్ గ్రామ ప్రజలు అనారోగ్యాలపాలౌతున్నారు.

**కాలుష్యమయంగా పూడూరు, కిష్టాపూర్ గ్రామాలు :**

తునవ్ ఫుడ్ పరిశ్రమలోని వ్యర్థ పదార్థాలను పరిశ్రమలోని ఖాళీ స్థలంలోకి వదిలేయడంతో అది కాస్త బయటకు పరిశ్రమ బయట ఉన్న పంట పొలంలోకి పైపుల ద్వారా వదిలేయంతో మొత్తం కాలుష్యమయంగా మారింది. దీంతో పాటు పరిశ్రమ వదిలేసిన వ్యర్థ పదార్థాలతో పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న పూడూరు, కిష్టాపూర్ గ్రామాల ప్రజలు భరించలేని అవస్థలు పడుతున్నామని తెలిపారు. పరిశ్రమ విడుదల చేసే వ్యర్థజాలల వల్ల హా వాసన భరించలేక ఇంట్లో ఉండలేక నరకయాతన అనుభవిస్తున్నామని పలువురు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తులు గ్రామంలో ఉండడం కంటే బయట ప్రాంతంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని పలువురు స్థానికులు, గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో పాటు గ్రామస్తులు సీజనల్ వ్యాధులు బారిన పడి అనారోగ్యాల పాలవుతున్నారని గ్రామస్తులు ఆందోళన




చెందుతున్నారు.

**పత్తాలేని కాలుష్య బోర్డు అధికారులు :**

తునవ్ ఫుడ్ పరిశ్రమ ద్వారా ప్రజలు ఇబ్బందిపడుతున్న పట్టించుకోవాల్సిన కాలుష్య నియంత్రణ అధికారులు మాత్రం పత్తాలేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ వ్యర్థ పదార్థాలను పరిశ్రమ నుంచి పంట పొలాల్లోకి వదిలేయడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని ఈ సమస్యను వెంటనే ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ అధికారులు తునవ్ ఫుడ్ పరిశ్రమ వ్యర్థ పదార్థాలను బయట వేయకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్లను భర్తీ చేసుకునేందుకు శరీర ధారుడ్య పరీక్షలను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర ట్రాఫిక్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు సహాయకులుగా తగిన విధులు నిర్వహించేందుకు ట్రాన్స్‌జెండర్ల సేవలను వినియోగించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, బుధవారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి అనితా రామచంద్రన్, రాష్ట్ర డి.జి.పి. రవి గుప్తా, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొని లాంఛనంగా జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిజికల్ ఈవెంట్ నిర్వాహణలో రిక్రూట్‌మెంట్ కమిటీ ద్వారా సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి.,రాష్ట్ర హోంగార్డు కమాండెంట్,కార్ అదనపపు డి.సి.పి.ఇతర అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ట్రాన్స్‌జెండర్ల వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని,40ఏళ్లు పైబడినవారు అర్హులుకారని,తప్పనిసరిగ్గా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు, సంబంధిత జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన వ్యక్తిగత గుర్తింపు కారు ఉండాలని,165 సెంటీమీటర్ల ఏత్తు ఉండి, 800మీటర్ల రన్నింగ్,లాంగ్ జంప్,షాట్ జంప్‌లనుకూడా ట్రాన్స్‌జెండర్లకు రిక్రూట్‌మెంట్ కమిటీ ప్రతినిధులు నిర్వహించారు. ఈ శరీర ధారుఢ్య పరీక్షలో మొత్తం 58 మంది పాల్గొనగా, అందులో 44 మంది ఏంపిక అయినట్లు ఇందులో 29 మంది ఆడ ట్రాన్స్‌జెండర్లుకాగా, 15 మంది మగ ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వప్రసాద్‌తోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో రోప్ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు విధి నిర్వహణలోనున్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి : నగర సి.పి.సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రిమోవల్ ఆఫ్ అబ్స్ట్రాక్ట్‌వ్ పార్కింగ్,ఎన్‌క్రోచ్‌మెంట్లు,(రోప్)లను తొలగించేందుకు గురువారం పాత నగరంలోని పురానీ హవేలీలోగల పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కో-ఆర్డినేషన్ సమావేశంకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలువురు ఏమ్మెల్యేలు,బల్దియా అధికారులు, పోలీసు అధికారులు,సౌత్ జోన్,సౌత్ వెస్ట్ జోన్ అధికారులు పాల్గొన్నారు.

## బి.ఎస్.ఎన్.ఎల్. గ్రౌండ్ కెబుల్‌ను చోరీ చేసిన ఐదుగురిని అరెస్టు చేసిన బేగంపేట పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబేగంపేట పోలీసులు బి.ఎస్.ఎన్.ఎల్.కు చెందిన గ్రౌండ్ కెబుల్‌ను తస్కరించిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారివద్దనుంచి 350 కిలోల క్యాపర్ వైర్,ఓ బోలెరో వాహనం,రెండు క్రౌబార్స్‌లను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రశ్మీ పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... వేముల సింహాద్రి (28),వేముల సింహాద్రి (38),గుంజా దుర్గా ప్రసాద్ (21),వేముల ఆనంద్ (22),లుకల్సి గుట్టుగా బి.ఎస్.ఎన్.ఎల్. కెబుల్ వైర్లను తస్కరించి తప్పించుకుని తిరుగుతున్నట్లు ఆమె తెలిపారు. కెబుల్ వైర్ల మాయం గురించి, స్థానికులు ఫిర్యాదు చేయగా, తమ పోలీసులు రంగంలోకి బేగంపేట్ అన్ననగర చౌరస్తావద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, వారి వాహనంలో కెబుల్ వైర్లు లభ్యం కావడంతో,వారిని అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. పి. ఆశోక్,బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. పి. గోపాల కృష్ణ, ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రామయ్య, అదన పు ఇన్‌స్పెక్టర్ ఏ. మధుసూదన్‌రెడ్డి, ఎస్.ఐ.లు ఎన్.శ్రీరాములు,క్రైమ్ పోలీసు సిబ్బంది మహేష్, సతీష్, హరీష్,అజ్జు,ఆశోక్‌లు పాల్గొన్నారు.

# బీజేపీ క్రియాశీల సభ్యత్వాల రశీదుల అందజేత



మేడ్చల్ మేజర్ న్యూస్ (నవంబర్ 5) :బీజేపీ క్రియాశీల సభ్యత్వాల రశీదులను సభ్యులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి గురువారం అందజేశారు. సీనియర్ నాయకులు వంశీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జాకాట ప్రేమ్ దాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవ రెడ్డి, ఈశ్వర్, సురేందర్ రెడ్డి, జాకాట బాబు, రాజు తదితరులకు రశీదులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు లక్ష్యానికి మించి జరిగిందన్నారు. సభ్యత్వ నమోదును పూర్తి చేసిన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, గౌరారం జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్, 05):

ప్రతాప్ సింగారం, కాచవాని సింగారంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలను పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి గురువారం సందర్శించారు. తరగతి గదులు, కిచెన్, స్టోర్ రూమ్ తోపాటు పాఠశాల పరిసరాలను అక్కడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు చైర్మన్ సూచించారు.